సూపర్ 60 ముగింపు: విద్యార్థులందరూ విడువ లేక వెళ్ళినారు

నా పేరు బి లక్ష్మి, మా ఆయన బి వీరేష్ గారు 2020లో కాలం చేశారు. ఇద్దరు పిల్లలు ఉన్నారు. అబ్బాయి పేరు బి విశ్వాస్, Diploma పూర్తి చేశాడు. అమ్మాయి పేరు బి ఆశ్రిత తొమ్మిదవ తరగతి చదువుతోంది. అబ్బాయి 2022వ సంవత్సరంలో సూపర్ 60 లో కోచింగ్ తీసుకున్న తర్వాత తనలో చాలా మార్పులు వచ్చాయి. దానికి నేను చాలా సంతోషించాను. ఒక పెద్ద కేంద్ర కళాశాలలో Diploma సీటు సాధించాడు. దానికి కృతజ్ఞతగా అభయ నిస్వార్థ సంస్థలకు నేను సేవ చేయాలని అనుకున్నాను.

ఆ అదృష్టం నాకు ఈ సంవత్సరంలో కలిగింది. నేను ఆడపిల్లలకు వార్డెన్ గా సేవ చేయడానికి వచ్చాను. ఇక్కడ పిల్లలకు యోగ, ఉత్తిష్టత, కర్మయోగ, ఉత్తమ విద్య మరియు నైతిక విలువలు, సామాజిక బాధ్యతలు, ఉత్తమమైన ఆహారము వసతులతో 30 రోజుల ఉచిత శిక్షణ అందిస్తున్నారు.

చదువుకోవడానికి అవసరమైన పుస్తకాలు యోగా మ్యాట్లు ఇతర వస్తువులను ఉచితంగా పిల్లలకు అందించారు. ఇలాంటి కోచింగ్ బయట తీసుకోవాలంటే పదివేల కన్నా ఎక్కువ డబ్బులే ఖర్చవుతాయి కానీ బాలచంద్ర గురూజీ గారు ఒక్క రూపాయి కూడా వాళ్ల నుండి ఆశించకుండా అభయ నిస్వార్థ సంస్థల ఆధ్వర్యంలో లారాస్ లాబ్స్, CCL, BI మైనింగ్ తదితర వ్యాపార సంస్థలు అందించిన ఆర్థిక వనరులతో ఉచితంగా అందించారు. సుమారు 130 మంది గ్రామీణ నిరుపేద కుటుంబాల లోని ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఈ శిక్షణ ఉచితంగా అందించినందుకు చాలా ఆశ్చర్యపడ్డాను అలాగే సంతోషపడ్డాను.

ఇవి మాత్రమే కాకుండా పిల్లలను విహారయాత్రకు కూడా తీసుకువెళ్లి వాటి యొక్క విశిష్టతను అద్భుతంగా వివరించారు. మొదట్లో పిల్లల్లో చాలా సమస్యలు నేను గుర్తించాను కానీ చివరకు వాళ్లు మారడం చూసి చాలా సంతోషపడ్డా. నేను నా పిల్లల్ని ఎలా చూసుకుంటానో అలాగే ఆ పిల్లల్ని కూడా చూసుకుంటూ వాళ్లకు ప్రేమను అందించాను. చాలామంది పిల్లలు నన్ను అమ్మ అమ్మ అని కూడా పిలిచారు దానికి చాలా సంతోషపడ్డాను. ఈ 30 రోజులు పిల్లలతో ఉండడం వాళ్లకు యోగ మరియు ఉత్తిష్ట క్లాసులు చెప్పించడం నాకు చాలా ఆనందం కలిగించాయి. 30 రోజుల కోచింగ్ తర్వాత చివరి రోజు మే 5 వ తేదీ నాడు ముగింపు

కార్యక్రమం నిర్వహించారు అందులో ఉత్తమ విద్యార్థులకు బంగారు మరియు రజత పథకాలను అందించి వాటితోపాటు నగదు బహుమతులు కూడా అందించారు. సుమారు 350 మంది పాల్గొన్న కార్యక్రమంలో విద్యార్థులు, నిర్వహకులు, స్వచ్ఛంద సేవకులు, తల్లి తండ్రులు మరియు అతిథులు ఎంతో హృదయ పూర్వకంగా వారి భావాలను వ్యక్తపరిచారు. అందరికీ విందు భోజనం ఏర్పాటు చేసారు. విద్యార్థులు అందరూ... స్వామిజీ దగ్గరికి వెళ్తూ...వారి పదాలకు నమస్కరిస్తూ...కన్నీరు కారుస్తూ...ఫోటోలు తీసుకుంటూ... తల్లితండ్రులు సైతం స్వామీజీ కి దండాలు పెడుతూ వున్న దృశ్యం చూస్తే... పిల్లల ప్రేమ ఎవరికైనా సరే కన్నీళ్ళు తెప్పిస్తుంది. చివరికి నేను కూడా ఉద్వేగముతో ఏడ్చేసాను. చాలా మిస్ అయ్యాను అనిపించింది...సూపర్ 60 వ్యవస్థ. నన్ను చాలా ప్రభావితం చేసింది. నన్నే కాదు...వందల మందిని అలా ప్రతి సంవత్సరం సంస్కరిస్తూ అప్రతిహతంగా ముందుకు సాగుతూనే వుంది.

అలాగే ఈ సంవత్సరం RDT ప్రవేశ పరిష రద్దు చేయడం వల్ల బాలచంద్ర స్వామీజీ 120 మందికి ప్రత్యేక ప్రతిభ పరీక్ష నిర్వహించి 12 మంది విద్యార్థులను ఉచితంగా ఉద్యోగాలు వచ్చేంతవరకు చదివిస్తానని మాట ఇచ్చారు మరియు పూర్తి బాధ్యతను తీసుకున్నారు అది చూసి నాకు చాలా ఆనందం కలిగింది.

ముగింపు కార్యక్రమంలో ఇప్పటివరకు ఎక్కడ జరగనటువంటి తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

అభయ సంస్థలో పనిచేసే ప్రతి ఒక్క సభ్యులు నిస్వార్థంగా స్వచ్ఛమైన మనసుతో సేవ చేయడానికి వచ్చిన వారు. అందరి గౌరవ వేతనం, బహుమతులు, వస్త్రాలు స్వామీజీ అందించి ఆనందింప చేసారు. ఇంతటి గొప్ప కార్యక్రమంలో నాకు కూడా అవకాశం ఇచ్చినందుకు తండ్రి సమానులైన బాలచంద్ర స్వామి గారికి నా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఇలాగే అభయ నిస్వార్థ సంస్థలకు నాకు ముందు కూడా సేవ చేసుకునే భాగ్యాన్ని కలిగించాలని కోరుకుంటున్నాను ధన్యవాదాలు.